# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 195 | వరంగల్ | గురువారం, 23 ఏప్రిల్ 2026 | పేజీలు : 02




మాజీ సీఎం నాదెండ్ల

## కన్నుమూత

హైదరాబాద్, పాలకుర్తి వాణి: అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు మాజీ సీఎం నాదెండ్ల (90) భాస్కరరావు. ఆయన మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు సంతాపం తెలిపారు.

## కవిత 25న కొత్త రాజకీయ పార్టీకి శ్రీకారం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త ప్రాంతీయ రాజకీయ పార్టీని ఈ నెల 25న ప్రకటించనున్నారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్ పరిధిలోని అద్వాయ కన్వెన్షన్ హాల్ లో ఆమె పార్టీ విధివిధానాలను బహిరంగ సభతో తెలియజేయనున్నారు. రాష్ట్రం, మనకోసం, మన భవిష్యత్తు కోసం, మన ఆత్మగౌరవం కోసం, తెలంగాణలో కవిత కొత్త రాజకీయ పార్టీ ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పార్టీ ప్రకటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తయినట్లు తెలుస్తోంది.






### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## సందర్శించిన కలెక్టర్

**జనగామ, పాలకుర్తి వాణి :** జనగాం మండలం చౌడారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. టోకెన్ ల వారీగా జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి కేంద్రం నిర్వాహకులను, AEO తదితర అధికారులను కలెక్టర్ అభినందించారు. ఎండ దెబ్బ తగలకుండా రైతులు, అధికారులు ఇతర సిబ్బందికి తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.

### ఆర్టీసీ బస్టాండ్ తనిఖీ

జనగామ, పాలకుర్తి వాణి: చౌడారంలో (టీజీ ఎంఎస్ & జూనియర్ కళాశాల) పీఎం శ్రీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్, ఐటీ ల్యాబ్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ ల్యాబ్, లైబ్రరీలను పరిశీలించి, ఏ ఏ పుస్తకాలు ఉన్నాయి అని లైబ్రేరియన్ ని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్‌ను కలెక్టర్ సందర్శించి, పర్యవేక్షించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే బస్ స్టాండ్‌లో తాగునీటి సదుపాయాలను పరిశీలించి, అక్కడ అందిస్తున్న తాగునీటి నాణ్యతను స్వయంగా పరీక్షించేందుకు నీటిని తాగి, పరిశుభ్రత, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.



# పనుల్లో ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి



**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పని కల్పించి, దినసరి వేతనం అందేలా చూడాలని, నిర్దేశించిన లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాల్సిందేనని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. పథకం (MGNREGA) పనుల పురోగతి, నిర్వహణపై జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం కలెక్టర్ 12 మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



**పాలకుర్తి వాణి, జనగామ :** రజక సామాజిక వర్గం ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే వారిని వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక డిమాండ్ చేశారు.జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ అధ్యక్షతన నిర్వహించిన రజక రాజకీయ ప్రతినిధుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్ తో కలిసి గోపి రజక ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇటీవలి మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలలో జిల్లా నలుమూలల నుండి విజయం సాధించిన రజక సామాజిక వర్గ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు మెంబర్లను ఈ సందర్భంగా వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు.దశాబ్దాలుగా రజకులు తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాడుతున్నారని, ఈ న్యాయమైన కోరికను ప్రభుత్వం వెంటనే మన్నించాలని కోరారు. దీని కోసం క్షేత్రస్థాయి నుంచి ప్రతి రజక బిడ్డ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.రజకులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే మిగిలిపోకూడదని, శాసన కర్తలుగా ఎదిగి తమ హక్కులను తామే సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికల్లో గెలిచిన ప్రతినిధులు తమ పదవుల ద్వారా సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కులవృత్తిపై ఆధారపడిన వారికి అండగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి పోలసా అశోక్, జిల్లా రజక సంఘం నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు మరియు భారీ సంఖ్యలో రజక సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, ఉపసర్పంచ్ అనపురం వినోద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ( ఐకేపీ ) మహిళా సంఘాల శ్రీలక్ష్మి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మహిళా సంఘాలు పారదర్శకతతో కొనుగోలు ప్రక్రియను నిర్వహించి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని కోరారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం యంత్రాలు, గన్ని బ్యాగులు, మంచినీరు మరియు నీడ వంటి అన్ని సౌకర్యాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆర్ ఐ లస్కర్, ఏపీఎం పాషా, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, వార్డు సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, రైతులు, తదితలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య తోపాటు సకల సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వక్తలు అన్నారు. ఎంపీపీస్ పెద్దతండ. K గ్రామం లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల, Aap చైర్మన్ అశ్విని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉప సర్పంచ్ రవీందర్ ఉపాధ్యాయులు శేషు, అనీల్, నవీన్ అంగన్వాడీ టీచర్స్ సరోజన, మీనా, తల్లితండ్రులు, మల్లు సరోజన, గ్రామస్తులు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745

